## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.05.10.2018.**

## వాసవ్య మహిళా మండలిలో వంద విద్యాసంస్థలలో ఫిర్యాదు బాక్సులు

యుక్త వయసున్న పిల్లలు తమ సమస్యలను చెప్పుకోవడానికి ఇబ్బంది పడి చదువులకు చమర గీతం పాడకుండా "వంద విద్యాసంస్థలలో ఫిర్యాదు బాక్సు"లను వాసవ్య మహిళా మండలి,విజయవాడ సిటి పోలీస్ మరియు మహిళా మిత్ర సంయుక్త ఆద్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విజయవాడ సిటి పోలీస్ కమీషనర్ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ వారంలో ఒక రోజు ఫిర్యాదులను తీసి సంబందిత సంస్థలు లేక వ్యక్తులతో మాట్లాడడం జరుగుతుందని, మహిళలు ,పిల్లలు ఆత్మ విశ్వాసం పంచి తోటి మహిళకు అండగా నిలబడే మహిళా మిత్ర కార్యక్రమం విజయవాడ పట్టణంలో గత రెండు సంవత్సరాలలో ప్రారంబమయి మంచి ఫలితాలు ఇవ్వడం ,దేశంలోనే ఒక క్రొత్త విధానానికి శ్రీకారం చుట్టారని చెప్పారు.మహిళా మిత్ర ద్వారా పోలీస్ కానిస్టేబులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం ద్వారా వారిలో విషయం గురించి మాట్లాడె శక్తి పెరిగిందని,అది ఒక మంచి పరిమాణం అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బి.కీర్తి మాట్లాడుతూ మహిళా మిత్ర ద్వారా విజయవాడ కమీషనరేట్ పరిధిలో సుమారుగా 190 కళాశాల లు,500 ఉన్నత పాఠశాలలో జీవన నైపుణ్యాలను తెలియజేస్తూ పిల్లలలో సమస్యలు ఉంటె ధైర్యంగా తెలియజేసేలా శిక్షణ ఇస్తున్నారన్నారు.

డి.సి.పి గజరా భూపాల్ మాట్లాడుతూ టెక్నాలజీ ఎంత పెరిగినా పాత విధానాలు అనుసరించడం ద్వారా మంచి ఫలితాలు ఇస్తాయి అని అంటూ,ఫిర్యాదు పెట్టెలు పెట్టడం వలన ముఖ్యంగా ఆడపిల్లలు సమస్యలను తెలియజేస్తారని అన్నారు.

క్రైమ్ డి.సి.పి రాజ కుమారి మాట్లాడుతూ ముఖ్యంగా స్త్రీలు,ఆడపిల్లలు తమ సమస్యలను తెలియజేయడానికి మహిళా మిత్ర,పోలీస్ కలసి దీనిని సద్వినియోగం పరచేలా చెస్తున్నారన్నారు.

ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం మాట్లాడుతూ మహిళా మిత్ర ద్వారా గత రెండు సంవత్సరాలలో విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో స్త్రీలలో ఆత్మ విశ్వాసం పెరిగిందని ,ఈవ్ టీజింగ్ చేస్తున్న యువతకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో ప్రవర్తనలో మార్పుతీసుకురావడం చెప్పుకోదగ్గ విషయం అని అన్నారు.ఈ ఫిర్యాదు పెట్టెలో ఏదైనా ఒక చెడు చేయాలనే భావన ఉన్నవారిలో కూడా ఒక మార్పు వస్తుందని అన్నారు.ప్రతీ స్కూల్లలో సైకాలజిస్టులను ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ.సి.పి శ్రీవాణి ,ఏ.సి.పి సత్యానందం,వాసవ్య మహిళా మండలి కార్యదర్శి జి.రశ్మి,డాక్టర్ పి.దీక్ష 100 విద్యాసంస్థల హెడ్ మాస్టర్స్,ప్రిన్సిపల్స్,లెక్చరర్స్,మహిళామిత్ర సభ్యులు,పోలీస్ కానిస్టేబుల్స్, తదితరులు పాల్గొన్నారు.

---xx---